స్టాంపుల కొరత

- బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయాలు
- ఈసీ ఉంటేనే రిజిస్ట్రేషన్

ఇబ్బందుల్లో క్రయ విక్రయదారులు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్ :
రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముఖ్యమైన ఈసీ జారీకి మూడింతలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా ఈ-స్టాంపింగ్ పేరుతో నాన్ జ్యుడిషియల్ స్టాంపుల కృతిమ కొరత కారణంగా వినియోగదారులు స్టాంపు వెడర్ల వద్ద బ్లాక్ మార్కెట్‌ల్లో విక్రయాల సాగిస్తు జేబులు నింపుకుంటున్నారు. జిల్లాలో నాన్ జుడిషియల్ స్టాంపుల కొరత తారాస్థాయికి చేరింది. రిజిస్ట్రేషన్, ఒప్పందాలు, తాకటు అఫీడవిట్ ఇతర అవసరాల కోసం ఉపయోగించే స్టాంపులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లభించడం లేదు. దీంతో ప్రజలు క్రయవిక్రయదారులు స్టాంపు వెండర్ల వద్ద అధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 32 సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 300 మంది స్టాంపు వెండర్లు ఉండగా తిరుపతి అర్బన్, రూరల్ పరిధిలలో వందమంది ఉన్నారు. ఈస్టాంపింగ్ అమలుకు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోగా నాన్ జుడిషియల్ స్టాంపులు అందుబాటులో ఉంచకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చంద్రగిరి, రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కేవలం రూ.20 స్టాంపులు మాత్రమే విక్రయిస్తున్నారు. రూ.50,100 స్టాంపులు అమ్మడం లేదు. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రూ.20 స్టాంపులు కొసం ప్రజలు క్యూలో నిలబడి కోనుగోలు చేయాల్సి వస్తుంది.

గతంలో స్టాంపు వెండర్లు కోనుగోలు చేసి అమ్మగా మిగిలిన రూ.50,100 స్టాంపులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా స్టాంపు వెండర్లు క్రయ,విక్రయదారుల బలహీనతను సొమ్ము చేసుకుంటూ స్టాంపులను అధిక ధరకలకు విక్రయిస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రూ.50 స్టాంపును రూ.200 నుంచి 300ల వరకు విక్రయిస్తున్నారు. రూ.100 స్టాంపులను రూ.400 నుంచి 500 వరకు రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు.

ఈ- స్టాంపింగ్‌పై కొరవడిన అవగాహన

ఈ- స్టాంపింగ్ విధానంపై ప్రజలకు అవగాన కల్పించడంలో జిల్లా రిజిస్ట్రేషన్ శాఖాధికారులు విఫలమయ్యారు. జిల్లాలో ఈ- స్టాంపింగ్ విధానం అమలు చేయడంతో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. క్రయ,విక్రయదారులు ఆరోపిస్తున్నారు. నూతన విధానానికి అలవాటు పడే వరకు నాన్ జ్యూడిషియల్ స్టాంపులు అందుబాటులో ఉంటేనే బాగుంటుండేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైట్ పేపరుపై ఈ-స్టాంపింగ్ అంటేనే వినియోగదారులు ఆసక్తి చూపడం లేదు. ఈ అంశంపై ప్రజల భయాలు, అపోహలు తొలగించి ఈస్టాంపింగ్ విధానం వల్ల ఉపయోగాలను చెప్పి అవగాహన కల్పించాలని కోరుతున్నారు. విలువైన భూములు, ఆస్తులు ఒప్పందాలు, రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఈ-స్టాంపింగ్ విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా అధికారులు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు.

ఈసీకి డిమాండ్

విలువైన భూములు, ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకునే కోనుగోలు, అమ్మకందార్లకు ఈసీచాలా కీలకం. క్రమ,విక్రయదారులు వారి ఆస్తులను రికార్డులో పరిశీలన చేసుకునేందుకు ఈసీ ఒప్పందాలు పత్రాలు రాసుకుని గడువులోపు రిజిస్ట్రేషన్ చేసుకోవడం పరిపాటి. అయితే సబ్‌రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకి వచ్చే వినియోగదారులకు ఈసీ పేరిట చుక్కలు చూపిస్తున్నారు. కొన్ని సబ్‌రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఈసీ లేకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా కొన్నింటిలో తప్పనిసరిగా అడుగుతున్నారు. ప్రభుత్వ జీవో ఏది లేకపోయిన ఈసీ కావాలనే సబ్ రిజిస్ట్రార్స్ డిమాండ్ చేస్తుండడంతో క్రయవిక్రయదారులు చేసేది లేక స్పాంట్ ఈసీ పేరిట పెద్ద ఎత్తున్న ఖర్చు చేస్తున్నారు. ఈక్రమంలో ఈసీ కోసం రూ.800 నుంచి 1000లు నుంచి ముక్కుపిండి అధికార్లు వసూలు చేస్తున్నారు. మీసేవ కేంద్రాల్లో రూ.240లు ఈసీ కోసం చలానా కట్టి ఆపై రిజిస్ట్రార్ కార్యాలయంలో స్పాట్ ఈసీ కోసం మరో రూ.800లు చెల్లిస్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చోటుచేసుకుంటున్న ఆక్రమ వసూళ్లపై ఉన్నతాధికార్లు దృష్టి సారించాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఒంటరి ఏనుగు బీభత్సం

పశువుల పాకపై దాడి.. పాడి ఆవు మృతి

ప్రజాశక్తి-వి.కోట:
ఏనుగుల మంద నుంచి విడిపోయిన ఓ ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టిస్తోంది. పంట పొలాలను ధ్వంసం చేయడంతోపాటు పశువుల పాకలపై దాడి చేసి ఓ పాడి ఆవును తొక్కి చంపేసింది. చిత్తూరు జిల్లా వికోట మండలంలోని తోటకనుమ, గోనుమాకులపల్లె బీటు పరిధిలోని అటవీ సరిహద్దు గ్రామాల రైతులకు ఓ ఒంటరి ఏనుగు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పై గ్రామాలు అటవీ సరిహద్దు ప్రాంతాలు కావడంతో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉంటోంది. శనివారం రాత్రి గోనుమాకులపల్లికి చెందిన రైతు రఘుపతి పశువులపాకపై దాడి చేసి ఓ పాడి ఆవును తొక్కి చంపేసింది. అనంతరం పక్కనే ఉన్న బీన్స్ తోటను తొక్కి తిని నాశనం చేసి పశువుల కోసం నిల్వ ఉంచిన దాణా ఆరగించి ధ్వంసం చేసింది. పట్టపగలే రోడ్లపై సంచరిస్తూ ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. వారం రోజులుగా ఒంటరి ఏనుగు దాడుల వలన అటవీ సరిహద్దు ప్రాంతాల రైతుల ఎప్పుడు ఎటునుంచి ఏనుగు వచ్చి దాడి చేస్తుందోనని భయాందోళనలో ఉన్నారు. రాఘువపల్లి, కొమ్మరమడుగు, వెంకటేపల్లి, నాగిరెడ్డిపల్లి, చిన్నశ్యామ, తేట్టు, ఎర్రినాగేపల్లి తదితర గ్రామాల్లోనూ పంట పొలాలను తొక్కి నాశనం చేయడంతో పాటు పశువుల పాకలపై కూడా దాడు చేసూ తమకు లక్షల్లో నష్టం మిగులుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుని ఒంటరి ఏనుగును అటవీప్రాంతంలోకి మళ్లించాలని, తమ పంటలను పశువులను కాపాడాలని కోరుతున్నారు.


ఏనుగు దాడిలో మరణించిన పాడి ఆవు

పట్టపగలు రోడ్డుపై ఒంటరి ఏనుగు

త్వరలోనే మీ అరాచకాలకు స్వస్తి

యువగళం రోడ్ షోలో నారా లోకేష్

ప్రజాశక్తి- నాయుడుపేట:
137 రోజులుగా కొనసాగుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆదివారం సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట మండలంలో శనివారం సాయంత్రం ప్రవేశించింది. శనివారం రాత్రి మేనకూరులో విడివి చేసి ఆదివారం సాయంత్రం నుంచి పాదయాత్ర కొనసాగించారు. నాయుడుపేట మండలం మేనకూరు, తిమ్మాజి కండ్రిగ మీదుగా నాయుడుపేట చేరుకుని గాంధీ మందిరం వద్ద రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో అరాచకాలు, అక్రమాలు ఎక్కువయ్యాని, గంటకో హత్య, రోజుకో కిడ్నాప్, పూటకో రేప్‌లతో వైసిపి నాయకులు దుర్మార్గాలు చేస్తున్నారని వైసీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. యువగళం పాదయాత్ర మొదలుపెట్టాక జగన్ ప్రభుత్వం అవసరంలేని మూడు కార్యక్రమాలు చేపట్టి ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో ఏ ఒక్కరికి భద్రత లేకుండా పోయిందని, వైసీపీ నాయకులు గుండాలా తయారయ్యారని ప్రజల్ని రాక్షసంగా తగలబెట్టేస్తున్న అడ్డుచెప్పే నాధుడు లేడని ఇందుకు మొన్న జరిగిన అమర్నాథ్ గౌడ్ హత్య నిదర్శనమని అన్నారు. తమ నాయకులు ఒక మనిషిని నిర్దాక్షిణ్యంగా తగలబెట్టేసిన కనీసం శవాన్ని చూసేందుకైనా వెళ్లలేని ఇతను సైకో ముఖ్యమంత్రిని అభివర్ణించారు. వైసిపి నాయకులు కనిపిస్తే ప్రజలు చెప్పులతో కొట్టే పరిస్థితులు ఎదురవుతున్నాయని ఎద్దేవా చేశారు. అయినా కూడా వైసీపీ నాయకులు సిగ్గులేకుండా గడపగడపకు ఇంటింటికి జగన్ అంటూ రకరకాల పనికిమాలిన కార్యక్రమాలతో ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులు గురిచేసే కార్యక్రమాలు చేపడుతున్నారని మాకొద్దు జగన్ అంటూ ప్రజలు తలలు బాదుకునే పరిస్థితులకు దిగజారిపోయారని అన్నారు. ఈ సైకో పాలనలో ఏం అభివద్ధి జరిగిందని ఇంటింటికి తిరిగి చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో పోలవరం ప్రాజెక్టు లాంటి మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడుతో మురికిగుంట లాంటి ఈ సైకో జగన్ కనీసం నిలబడే పరిస్థితి కూడా కనిపించదని అన్నారు. నీ దుర్మార్గాలకు తెర దింపే సమయం ఆసన్నమైందని అన్నపూర్ణ అలాంటి ఆంధ్రను మరో బీహార్‌గా మార్చేసిన మతిలేని పాలనకు ప్రజల తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సైకో జగన్కు రోజురోజుకి భయం ఎక్కువై తనలాంటి సైకో బ్యాచ్‌లను పెట్టి కోడిగుడ్లతో రకరకాలుగా పాదయాత్రలో ఎన్నో ఆటంకాలు కల్పించిన నీ కుయుక్తులన్నింటినీ మా పసుపు దళం అలఓకగా తిప్పుకుంటుందని గుర్తు చేశారు. ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, పట్టణ టిడిపి నాయకులు శీరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ మైలారి శోభారాణి పాల్గొన్నారు.

సీడ్ క్యాపిటల్‌లో జిల్లా అగ్రస్థానం

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ తులసి

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
సీడ్ క్యాపిటల్ 2021-22లో 1,865 మంది లబ్దిదార్లను ఎంపిక చేసి అందులో 1,561 మందికి గ్రాంటు ద్వారా రూ.6.24కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1,989 మంది లబ్దిదార్లను ఎంపిక చేసి అందులో 1,512 మందికి రూ.5.70కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇలా చూస్తే దేశంలో సీడ్ క్యాపిటల్లో జిల్లా అగ్రస్థానంలో ఉందని గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ తులసి తెలిపారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వూలో గ్రామీణాభివృద్ధి సంస్థ అమలు చేస్తున్న వివిధ పథకాలను తెలియజేశారు. హయ్యార్ ఆర్డర్ ఎంటర్ప్రెన్యూర్ 2022-23లో 94మంది లబ్దిదార్లకు రూ.2,91కోట్లు మంజూరు చేసి రాష్ట్రంలో జిల్లాకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఇటీవల పసుపు పొడి ప్యాకెట్లను గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఎగుమతులు ప్రారంభించాము. జగన్న మాల్ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతోంది. రాష్ట్రంలో ఇతర జిల్లాల కంటే చిత్తూరు జిల్లా స్వయం సహాయ సంఘాల మహిళలు అన్ని రంగాల్లో ముందజలో ఉండటం గర్వకారణం. జిల్లా సమాఖ్య ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ లోటు పాట్లను సవరించుకుంటూ ముందుకు సాగుతున్నాం. అలాగే మా సంస్థ ద్వారా నడుపుతున్న నవోదయం పత్రికకు మంచి ఆదరణ పొందుతోంది. రానున్న రోజుల్లో స్వయం సహాయ సంఘాలను బలోపేతం చేయడంతో పాటు బ్యాంకుల నుండీ ఋణాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతోందని పిడి తులసి తెలిపారు.

ప్రజాశక్తి: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎన్ని సంఘాలు ఉన్నాయి?

డిఆర్‌డిఎ పిడి: ఉమ్మడి జిల్లాలోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో 60,440 సంఘాల్లో 5,57,958 మంది సభ్యులు ఉన్నారు.

ప్రజాశక్తి : పింఛన్ల పంపిణీ ఎలా ఉంది? ఎంత మంది ఉన్నారు?

డిఆర్‌డిఎ పిడి: జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటో తారీకు నుంచి పంపిణీ చేయడం జరుగుతోంది. వీలైనంత వరకు ఒకటో తారీకునే పింఛన్ అందించేందుకు కృషి చేయడం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో వివిధ రకాల పింఛన్లు 52,2,763 మంది ఫించన్ పొందుతున్నారు.

ప్రజాశక్తి: వైఎస్ఆర్ బీమా పథకం వర్తించేందుకు అర్హలేమిటి?

డిఆర్‌డిఎ పిడి: 18 నుంచి 70 సంవత్సరాలు నిండిన వారికి జీవన్ జ్యోతి బీమా పథకం కింద తెల్లరేషన్ కార్డు కలిగిన సంపాదకుడు, సంపాదకురాలికి మాత్రమే బీమా చేయడం జరుగుతోంది. బీమా సొమ్ము మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది. సహజ మరణానికి లక్ష రూపాయలు, ప్రమాద మరణానికి ఐదు లక్షలు, పూర్తి అంగవైకల్యం ఏర్పడితే ఐదు లక్షలు బీమా సొమ్ము అందిస్తున్నాం. కుటుంబ యజమాని మరణిస్తే తక్షణ సాయం కింద రూ.10వేలు అందిస్తున్నాం.

ప్రజాశక్తి: వైఎస్ఆర్ చేయూత పథకానికి ఎలాంటి అర్హతలు ఉండాలి?

డిఆర్‌డిఎ పిడి: మహిళలు స్వయం శక్తితో ఎదిగేలా ప్రభుత్వం వైఎస్ఆర్ చేయూత పథకాన్ని అమలు చేస్తోంది. 44 నుండీ 60 సంవత్సరాలు కలిగిన మహిళలు అర్హులు ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ మహిళలకు రూ.18,750లు ఏడాదికి అందిస్తోంది. గ్రామ సచివాలయల పరిధిలో ఈ పథకం అర్హులను గుర్తిస్తున్నారు. 2021లో మొదటి విడత 1,73,475 మంది లబ్దిదార్లకు రూ.325.27కోట్లు, రెండో విడతలో 1,86,116 మంది లబ్దిదార్లకు రూ.348.97 కోట్లు వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

ప్రజాశక్తి: జగన్న తోడు పథకం అమలు ఎలా ఉంది?

డిఆర్‌డిఎ పిడి: జగన్న తోడు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చింది. ఈపథకం ఉద్దేశం చిరువ్యాపారులను ఆదుకోవడం. ఫుట్‌పాత్‌లపై చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొనే వారికి ఆర్థికంగా చేయూతను ఇచ్చి స్వతంగా వ్యాపారాలు నిర్వహించుకొనేలా ప్రోత్సహం అందించడం. వడ్డీ వ్యాపారుల నుంచి వడ్డీలు తీసుకోకుండా ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే పథకం ఉద్దేశ్యం. ఎలాంటి ఆంక్షలు లేకుండా సున్నా వడ్డీతో రూ.10వేలు అందిస్తున్నాం. చిరు వ్యాపారులకు బ్యాంకుల ద్వారా ఇప్పటి వరకు రూ.42.32 కోట్లు రుణసౌకర్యం కల్పించాం.

- గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి తులసి

పోలవరం నిర్వాసితుల

మహాపాదయాత్రకు సంఘీభావం తెలపండి

సిపిఎం నాయకుల పిలుపు

ప్రజాశక్తి- పలమనేరు
పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని పోలవరం నిర్వాసితుల మహా పాదయాత్ర సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రారంభమైందని, పలమనేరు నియోజకవర్గం ప్రజానీకం సంఘీభావం తెలపాలని పలమనేరు సిపిఎం నాయకులు గిరిధర్ గుప్తా ఓబుల్ రాజు, భువనేశ్వరి, ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో పోలవరం నిర్వహితుల పోరు కేక పాదయాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 20వతేదీ నుండి పాదయాత్ర ప్రారంభమై ముంపు గ్రామాలను పర్యటిస్తూ జరుగుతున్నదని, పోలవరం నిర్మాణం కంటే ముందే నిర్వాసితులకు పునరావాసం, పరిహారం పూర్తిగా అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇచ్చిన పునరావాస కాలనీలు కూడా మునుగుతున్నాయంటే ప్రభుత్వాలు వారిని ఎంత మోసం చేస్తున్నాయో అర్థమవుతుందని విమర్శించారు. రైతులకు,ఆదివాసీలకు న్యాయం జరిగేందుకు వారి న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. విభజన హామీల్లో ప్రధానమైన హక్కు పోలవరం పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వమే అని స్పష్టంగా ఉన్నప్పటికీ ఇప్పుడు చేతులెత్తేసిన పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి మోసాన్ని ఎండగట్టడానికి సిపిఎం చేపట్టిన మహాపాదయాత్రకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి మద్దతు ఇస్తున్నారని, అక్కడ నిర్వాసితులను ఆదుకునేందుకు పాదయాత్ర జయప్రదం అయ్యేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సహకారం అందించాలని అందులో భాగంగా చిత్తూరు జిల్లా ప్రజలు కూడా నిర్వాసితులకు అండగా నిలవాలని కోరారు. 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా పలమనేరు నియోజకవర్గంలో కూడా ఆర్థికంగాను, వస్తు రూపంలో సహాయం అందించి సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ నాయకులు పాకాల సుబ్రహ్మణ్యం, గుర్రం సుబ్రహ్మణ్యం, సంపూర్ణమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రభుత్వ భూముల రక్షణకు పటిష్ట చర్యలు

మండలాల వారీగా నివేదికల సేకరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:
ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా కలెక్టర్ సగిలి షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులులు పటిష్టచర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆర్డీఓలకు, తహశీల్దార్‌లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. జిల్లా వ్యాప్తంగా ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ భూముల్లో ఉంటే క్రిమినల్ కేసులు ఎవరైనా ఆక్రమితదారులు ప్రభుత్వ భూముల్లో ఉంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా అమ్మకాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఇందుకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. ఆ బందాలు ఆయా మండలాల్లో సర్వే నెంబర్లతో పాటు వివరాలను సేకరించే పనిలోనిమగ్నమయ్యారు. సేకరించిన నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఇప్పటికే చిత్తూరు మండల పరిధిలోని పెద్దిశెట్టిపల్లి గ్రామం వద్ద సర్వేనెంబర్ 130, తిమ్మసముద్రం వద్ద సర్వే నెంబర్ 89/11ను ప్రభుత్వ భూమిగా గుర్తించి బోర్డులు పెట్టడం జరిగింది. మిగిలిన మండలాల నివేదికలు అందిన తర్వాత వాటిని పరిశీలించి తగుచర్యలు చేపట్టనున్నారు. నిర్దేశిత సమయంలోపు అన్యాక్రాంతంకు గురైన ప్రభుత్వ భూమి వివరాలను ఆయా తహశీల్దారుల తప్పనిసరిగా పంపాలని కలెక్టర్ షన్మోహన్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు.

ప్రభుత్వ భూముల సర్వేని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

పాఠశాలల్లోని పరిస్థితులపై క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాజా పరిస్థితులపై అధికారుల బందాలు ప్రత్యేక పరిశీలన చేపట్టాయి. యాదమరి మండలంలో పాఠశాల వద్ద గోతిలో పడి ఇద్దరు చిన్నారులు మతి చెందిన సంఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలలో స్థితిగతులపై ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకోసం సహాయ కమిషనర్ గోవర్ధన్, ఏసీపీ రామకష్ణుడు, ఆర్వో వర్మ, సీఎంఎం గోపి ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బందాలను నియమించారు. వీరితోపాటు ఇంజనీరింగ్ శాఖ అధికారులు, అమినిటీ కార్యదర్శులు నగరపాలక సంస్థ పరిధిలోని 40 పాఠశాలలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా పాఠశాలలో నాడు-నేడు పనులు జరుగుతున్న తీరు, ఓపెన్ సంపులు ఉన్నాయా..! ఉంటే రక్షణ చర్యలు తీసుకున్నారా లేదా? ఇతర ప్రమాదకర గుంతలు ఉన్నాయా..? తాగునీటి ట్యాంకులకు మూతలు ఉన్నాయా లేవా? శిధిలావస్థలోని ప్రహరీ గోడలు, పాఠశాలల్లో విద్యుత్ వైర్లు ఏమైనా ప్రమాదకరంగా ఉన్నాయా? ఎర్త్ ఏర్పాట్లు చేశారా లేదా అనే అంశాలపై ప్రత్యక్ష పరిశీలన చేసి నివేదికను అందించారు. ఈ నివేదిక ఆధారంగా ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితిలో ఉంటే సత్వరం రక్షణచర్యలు చేపట్టాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నాడు-నేడు పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయించాలన్నారు.

27న 'డయల్ యువర్ స్విమ్స్'

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్ తిరుపతిలో ఈ నెల 27న డయల్ యువర్ స్విమ్స్ కార్యక్రమం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ వెంగమ్మ పాల్గొంటారని, స్విమ్స్ హాస్పిటల్‌పై మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, సందేహాలు, ఈ-ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా నేరుగా డైరెక్టర్‌తో మాట్లాడవచ్చునని పేర్కొన్నారు. ఇకపై ఈ కార్యక్రమం ప్రతినెలా చివరి మంగళవారం రోజున ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, నెంబర్ 0877-2246188 ద్వారా మాట్లాడవచ్చు అని తెలిపారు.

హిమాలయా బేబీకేర్ ఆధ్వర్యంలో ది ఆటోగ్రాఫ్స్ క్యాంపెయిన్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శిశు సంరక్షణ, శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ హిమాలయ బేబీకేర్, విలువైన పితత్వానికి మద్దతు ఇస్తూ ది ఆటోగ్రాఫ్స్ క్యాంపెయిన్ను ప్రారంభించింది. స్థానిక తిరుమల బైపాస్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్లో విలేకరులతో సమావేశంలో హిమాలయా వెల్నెస్ కంపెనీ బేబీకేర్ బిజినెస్ హెడ్ ఎస్‌వి.చక్రవర్తి మాట్లాడుతూ బ్రాండ్ ఆటోగ్రాఫ్ పేరిట ఒక ఆలోచనాత్మక వీడియోను విడుదల చేశామన్నారు. ఇది తండ్రి, అతని బిడ్డల మధ్య విడదీయలేని కచ్చితమైన అనుబంధాన్ని వర్ణిస్తుంది. తండ్రులందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ హిమాలయా బేబీకేర్ సందేశం అందించిందన్నారు. ఈక్యాంపెయిన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తండ్రులు చేసిన అంకితభావం, త్యాగాలను గౌరవించేందుకు, స్మరించుకునేందుకు మేము ఒక అవకాశాన్ని తీసుకుంటాం అన్నారు. మనం పెరిగేకొద్దీ, మనం తరచూ విడిపోతామని, వివిధ కారణాలతో మన తండ్రుల నుంచే మనం వచ్చాము కనుక, ఆటోగ్రాఫ్ అనే మా క్యాంపెయిన్ ద్వారా మేము తండ్రి. అతని పిల్లల మధ్య ప్రేమను పునరుజ్జీవింపజేయాలని నిర్ణయించుకున్నాము. ప్రతిఒక్కరూ తమ తండ్రులకు తమ ప్రేమ కతజ్ఞతలు తెలియజేయమని ప్రోత్సహించాము. ఇది వారికి అపారమైన ఆనందాన్ని ఇస్తుంది అని అన్నారు.సంబంధాన్ని బలపరుస్తుంది కాబట్టి హదయాన్ని కదిలించే ఈ కథ ప్రజల హదయాలను తాకుతుందన్నారు. ఈఅందమైన బంధాలను రక్షించుకుంటూ... సంరక్షించడం ఎంత ముఖ్యమో చాటి చెబుతుందని మేము ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐగా మహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతిసిటీ: తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐగా మహేశ్వర్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 1996 బ్యాచ్ కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధుల్లో చేరారు. 2010 బేతంచెర్ల సీఐగా పదోన్నత పొంది పులివెందుల, రాయచోటి, కర్నూలు, జిల్లాలతో పాటు విజిలెన్స్‌లో విధులు నిర్వహించారు. కర్నూల్ జిల్లా ఆదోని రూరల్ సిఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు సీఐగా బదిలీపై వచ్చారు. ఆదివారం అయిన బాధితులు స్వీకరించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-పలమనేరు: మామిడికి గిట్టుబాటు ధరలు లేక నేలరాలి కుళ్ళిపోయి నష్టపోతున్న మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుని తగిన గిట్టుబాటు ధరలు కల్పించాలని మండలంలోని పలువురు మామిడి రైతులు పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలతో దెబ్బతిన్న మామిడి తోటలకు ఇన్ పుట్ సబ్సిడీ ఇప్పించి అలాగే అన్ని పంటలలానే మామిడి తోటలకు కూడా పంటలబీమా లోనికి చేర్చి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మన రాష్ట్రంలో పండ్లతోటలకు ప్రసిద్ధి చెందింది నూజివీడు తరువాత చిత్తూరు జిల్లానే ఇలాంటి నేపథ్యంలో జిల్లాలో మామిడి తోటలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సుమారు 1లక్షా 36 వేల ఎకరాల విస్తీర్ణంలో మామిడి రైతులు సాగుచేశారు రైతులు ఫలసాయంపైనే ఆధారపడి సంవత్సరం పొడవు నా వీటినే నమ్ముకుని పంటపెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులుచేసి వేసుకున్న పంటలపై గుంపెడు ఆశతో ఎదురు చూస్తున్న సమయంలో ఒకవైపున ప్రకృతి వైపరీత్యాల వలన నష్టం కొంతైతే మరికొంత అడవిసమీప ప్రాంతాల్లో ఏనుగులు కోతుల బెడదలతో కొంత నష్టపోతున్నారు ఉన్న కాస్తో కూస్తో కాయలకు కూడా సరైన గిట్టుబాటు ధరలు లేక అదును దాటడంతో గత 4 రోజులుగా కురిసిన వర్షాల కారణంగా చెట్లల్లో ఉన్న కొద్ది కాయలు కూడా నేలరాలి కుళ్ళిపోతున్నాయి గత సంవత్సరం ఆశించిన కాయలు లేదు ధరలు మాత్రం పలికాయి అంతకు ముందు కరోనా కారణంగా పూర్తిగా ఎక్కడి కాయలను అక్కడే కొనేవారులేక చెట్లల్లోనే నేలరాలి కుళ్ళిపోయి వరసక్రమంగా ప్రతిసారి ఇలా ఏదోవిధంగా మామిడి రైతులు నష్టపోతూనేవున్నారు ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కల్గి ఉండాలని సీఐ నాగరాజు రావ్ అన్నారు. ఆదివారం మండలంలోని బంగారుపాళ్యం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో యాచకులకు కటింగ్, షేవింగ్ చేయించి వారికి కొత్త దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం జేఏసీ అధ్యక్షులు అన్ను మాట్లాడుతూ అనాధలు అశుభ్రంగా ఉండటంతో అనేక రోగాల బారిన పడతారనే ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇకమీదట ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ నాగరాజు మాట్లాడుతూ స్థానిక ముస్లిం జేఏసీ బందానికి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ముస్లిం జేఏసీ సభ్యులు, జేఏసీ ఉపాధ్యక్షులు లాలు, కార్యదర్శి జిలానీ బాషా, కోశాధికారి షంషీర్, మాలిక్, సేట, దిల్కుష్, షౌకత్ సమీర్, మానవసేవ బందం పాల్గొన్నారు.

ఘనంగా మహాకుంభాభిషేకం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని శ్రీ కృష్ణవిలాస సభ మహా కుంభాభిషేకం ఘనంగా ఆదివారం ముగిసింది. అక్కడ కొలువైన రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయానికి వందేళ్ళకు పైగా చరిత్ర ఉంది. భక్తుల రద్దీతో పాటు ట్రాఫిక్ అంతరాయాన్ని అధిగమిస్తూ, భక్తుల సూచనలతో ఆలయ ధర్మకర్త ఏపీ మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో ఆలయాన్ని పూర్తిగా తొలగించి భక్తుల మనోభావాలకు అనుగుణంగా నూతన ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. గత నాలుగురోజులుగా తమిళనాడు, కాంచీపురం, అత్తివరదర్ దేవస్థానానికి చెందిన వేద బ్రాహ్మణులతో ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలలో భాగంగా వివిధ రకాల స్వామి వారి కైంకర్యాలు, యాగాలు, ప్రత్యేక పూజల అనంతరం నేడు మహా సంప్రోషణ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా స్వామి వారి మూలవిరాట్టు విగ్రహానికి అభిషేకం, గోపుర పూజ, కలశ పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చుడా చైర్మెన్ పురుషోత్తం రెడ్డి, మేయర్ అముదలతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జరిగిన స్వామి వారి తిరుకళ్యాణోత్సవంలో భక్తులు పరవశించారు. ఈ కార్యక్రమానికి నగరం లోని ప్రముఖులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రభుత్వ పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని జూనియర్ అసిస్టెంట్ జయరాం రెడ్డి ఆదివారం అన్నారు. మండలంలోని నల్లగాడు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ చెందిన జయరాం రెడ్డి పింఛను, పదవీ విరమణ నగదులను చెల్లించాలని పత్రికా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగాడు ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ 2021 డిసెంబర్‌లో పదవీ విరమణ పొందాను. ప్రభుత్వం నుంచి రావాల్సిన నగదు, పెన్షన్లు మంజూరు చేసేందుకు విద్యాశాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీనిపై హైకోర్టు ఆశ్రయించగా నాలుగు రోజుల వ్యవధిలో విశ్రాంత జూనియర్ అసిస్టెంట్‌కు రావలసిన నగదును పూర్తిగా చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఉత్తర్వులు పంపారని, కానీ దీనిపై జిల్లా అధికారులు ఇంతవరకు స్పందించలేదని వాపోయారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని కోరారు.

ఆటపాటలతో ఉత్సాహం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఆటపాటలతో ఉత్సాహం పెరుగుతుందని సర్పంచ్ ఉమాదేవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో వేసవి డ్యాన్స్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం డ్యాన్స్ మాస్టర్ చిన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవిలో పిల్లలకు డ్యాన్సులపై అవగాహన కలిగించడం మంచి పరిణామం అన్నారు. అనంతరం డ్యాన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా మహాభారత ఉత్సవాలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాల్లో భాగంగా బండి కుంభాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ మహాభారత ఉత్సవ పరిధిలో 47 గ్రామాలు, ఉత్తర మండలాల నుంచి ఈ బండి కుంభాలు కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చారు. సాంప్రదాయ బద్ధంగా ఆలయ పెద్దలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భీముని ప్రతిమతో, భీముని వేషధారి ఎద్దుల బండిలో ఎక్కి తన చేతిలో గధతో దర్శనమిచ్చాడు. ఈ ఉత్సవం టపాసులు, బాణ సంచాలు పేల్చుతూ, డ్రమ్ములు వాయిస్తూ ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో ఆలయ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

భజనలతోనే భక్తి భావం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: భజనలతోనే భక్తి భావమని జిల్లా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ మధుసూదన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో భజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భజనల్లో చిన్నపిల్లల నుంచి పాల్గొనాలని చిన్న వయసు నుండే భక్తి భావన పెంపొందిస్తే వారి జీవితం సుఖాంతంగా ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు కాక భయ భక్తులతో జీవితం సాగిస్తారన్నారు. కార్యక్రమంలో మండల సత్య సేవ సమితి కన్వీనర్ వాసుదేవ నాయుడు, భక్తులు గురునాథం, రవీంద్ర ప్రసాద్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే సీఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను గుర్తించి వారికి సొంతింటి కలను నెరవేర్చిందని హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పక్కాగహాల లబ్దిదారులతో ఆయన సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రారంభించి 8 సంవత్సరాలు అయినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ పేదరికమే అర్హత ప్రామాణికంగా భావించి, ఇళ్ల స్థలాలతో పాటు పక్కాగృహ నిర్మాణాలను చేపట్టి అర్హుల ముఖాల్లో చిరునవ్వును చూస్తున్నారని గుర్తు చేశారు. దీంతో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జగనన్న కాలనీలు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్వేటినగరంలో పద్మ సరస్సు లేఔట్లలో 149 పక్కాగహాలు మంజూరు చేశామని, అందులో 50 ఇళ్లు పూర్తి స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. మిగిలిన ఇళ్లు వివిధ స్థాయిల్లో పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ పేదరికంతో అల్లాడుతూ, కాలువగట్లపై, బాడుగ ఇళ్లలో దశాబ్దాల కాలంగా మగ్గుతున్న మా జీవితాల్లో వెలుగులు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటామని, అదే విధంగా పక్కా గహాల మంజూరుకు నిత్యం పోరాటం చేసి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి వెంటే మా పయనమంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పేదలను పట్టించుకోలేదని, వైసీపీ ప్రభుత్వం మాత్రమే పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డైరెక్టర్ పద్మనాభం, ఎంపీడీవో మోహనమురు, సర్పంచ్ జయవర్మ, యోగమూర్తి నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-గుడిపాల: చదివిన పాఠశాలలో పాత జ్ఞాపకాలు మర్చిపోలేక పోతున్నామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం 1987-88 సంవత్సరంలో చదివిన విద్యార్థులు మండలంలోని నరహరిపేట జడ్పీ హైస్కూల్లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నారైలు మోహన్ నాయుడు, దినేష్ కుమార్, గోవిందరాజులు, భూపాల్ నాయుడు మాట్లాడుతూ పాత విద్యార్థులు కలవడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని, దీనివల్ల సమస్యలు కూడా పరిష్కారం చేసుకోవచ్చన్నారు. గురువులు బోధించిన విద్య వల్లే ఈ స్థాయికి ఎదగడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి గురువులైన బోడెబ్బ నాయుడు, చిన్న తంబి, కన్నయ్య రెడ్డి, రఘునాథ నాయుడు మెమొంటోనిచ్చి ఘనంగా సత్కరించారు. కొంతమంది గురువులు మృతి చెందడంతో పూర్వ విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పాఠశాలలో చదువుకున్నందుకు గుర్తుగా పాఠశాలకు రూ.లక్ష నగదును అందించారు. అనంతరం పూర్వ విద్యార్థులకు వారు మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సబర్మతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దుస్తుల వితరణ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కడపనత్తం గ్రామానికి చెందిన ముబారక్ కుటుంబానికి ఆదివారం కళాతరంగిణి సంస్థ వ్యవస్థాపకులు రాజేష్ బాబు దుస్తులను వితరణగా అందజేశారు. విద్యుత్ షాక్‌తో రెండు చేతులను పోగొట్టుకుని ఏ పని చేయలేక జీవనం గడుపుతున్న ఆ పేద కుటుంబంలోని నలుగురు పిల్లలకు, ముబారక్, అతని భార్యకు బక్రీద్ పండుగ సందర్భంగా సంతోషంగా జరుపుకోవాలని దుస్తులను అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఆర్టిస్ట్ మస్తాన్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో 7, 8, 9వ తరగతుల్లో చేరేందుకు అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో ఈనెల 26వ తేదీ అప్లై చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ అనిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న వారికి రాత పరీక్ష నిర్వహిస్తారు. రాతపరీక్షలో సెలెక్ట్ అయిన వారికి సీట్లు అందజేస్తారని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సీట్లు తక్కువగా ఉన్నందున ముందుగా అప్లై చేసుకున్న వారికి వస్తాయని తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా ఇంట్లో ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో చోటుచేసుకుంది. వివరాలు... చిత్తూరు నగరంలోని గిరింపేట సిద్ధార్థ నగర్ ఏఎస్ఎన్ టవర్స్‌లో నివాసముంటున్న వినోద్ కుమా ర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ప్రియా అనే మహిళతో వివాహమై 10 సంవత్సరాలు అయింది. వారికి రెండవ తరగతి చదువుతున్న లోకాన్స్, ఏడాదిన్నర వయసు కలిగిన అన్విట్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. పెళ్లయినప్పటి నుంచి వీరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు రెం డు గంటల ప్రాంతంలో భార్యాభర్తలు గొడవపడ్డారు అలిగిన భార్య ప్రియ బెడ్రూంలో వెళ్లి తలుపు వేసు కుంది. ఎంతసేపటికి బయటకి రాకపోవడంతో తలుపులు పగలగొట్టి చూడగా ప్రియా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని నిర్ధారించుకున్నారు.ఆమె కోన ఊపిరితో ఉందన్న విషయం తెలుసుకొని హుటా హుటిన గుడిపాల మండలం చీలపల్లి సిఎంసి ఆసు పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మార్గమధ్యంలోనే మరణించింది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3 నుంచి త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం పంచాయతీ పరిధిలోని నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జులై 3వ తేదీ నుంచి త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మండల నాయి బ్రాహ్మణ సంఘం వారు తీర్థం కేశవులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

పలువురు నాయకుల నివాళి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: నియోజకవర్గ ఐ న్యూస్ ఛానల్ విలేకరి ఎంజీఆర్ తండ్రి మునస్వామి తిరుపతిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఈ నేపథ్యంలో ఆదివారం గంగాధర నెల్లూరులో అంత్యక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామితో పాటు వైసీపీ నేతలు నూక తోటి రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు పూర్ణ చంద్రారెడ్డి, రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, నియోజకవర్గ విలేకరులు నివాళులు అర్పించారు.

పలమనేరు: రూరల్ మండలం బయప్పగారిపల్లి పంచాయతీ మండీపేట కోటూరు గ్రామానికి చెందిన

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ తల్లి ఓయమ్మ మతికి మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ఆదివారం ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు జగదీష్ నాయుడు, పలమనేరు మండల పార్టీ ప్రెసిడెంట్ నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, ఎంపీటీసీ లక్ష్మి నారాయణ, ఎంపీటీసీ భాస్కర్, మాజీ ఎంపీపీ గీత పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని చీకటిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తోటి మునుస్వామి భార్య తిమ్మక్క అనారోగ్యంతో మరణించడంతో టీడీపీ నాయకులు ఆదివారం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పంచాయతీ అధ్యక్షులు విజయ కుమార్, సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచ్ రామయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని బసవరాజు కండ్రిగ, పంజాణిసత్రం మధ్య జాతీయ రహదారిపై వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు... బసవరాజు కండ్రిగకు చెందిన వెంకటేష్ కుమారుడు కష్ణమూర్తి (65) రోజూ ఉదయం జామున పంజాణిసత్రానికి టీ తాగేందుకు వెళ్ళేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం పంజాణిసత్రానికి వెళ్తుండగా పలమనేరు–పుంగనూరు జాతీయ రహదారిపై శ్రీనివాసులు ఇంటి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. డయల్ 100 నుంచి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతుని కుటుంబీకులకు సమాచారం అందించి మతదేహాన్ని శవ పంచనామ నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ...

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాంభూపాల్ కథనం మేరకు వివరాలు.. మొగిలి వెంకటగిరికి చెందిన విశ్వనాథ ఆచారి గత నాలుగు రోజులకు మునుపు రాగిమాను పెంట క్రాస్‌లో నిలబడి ఉండగా ముంగరమడు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. ఈ సంఘటనలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి చిత్తూరుకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమం కావడంతో తిరుపతికి తరలించి చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండల పరిధిలోని వింజం పంచాయతీలో జరిగిన తనిఖీల్లో 20 మద్యం కేసులను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై రామాంజనేయులు ఆదివారం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు జరిగిన తనిఖీల్లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో పాటు చేసిన తనిఖీలో శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లి మిట్టకు చెందిన ప్రశాంత్, విజయ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద అనుమతి లేని మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలోని చిచ్చిలివారి పల్లి గ్రామ పంచాయతీ కుమ్మరపల్లి వద్ద పంట పొలాలలో పేకాట ఆడుతున్నారని రహస్య సమాచారం మేరకు ఆదివారం ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులని అరెస్ట్ చేసి వారి వద్ద రూ.6200 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఏఎస్ఐ మధు, హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుల్ వేణు, హనీఫ్ పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-పుంగనూరు: అగ్ని ప్రమాదానికి గురై గడ్డివామి దగ్ధమైన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. అగ్నిమాపకశాఖ అధికారి సుబ్బరాజు కథనం మేరకు వివరాలు.. అగ్నిమాపక కేంద్ర పరిధిలోని మోదుగులపల్లి పంచాయతీ కేంద్రంలో బి.సిద్ధప్ప కుమారుడు శంకరప్ప వరిగడ్డివామి అగ్ని ప్రమాదానికి గురైనట్లు సమాచారం వచ్చింది. వెంటనే సిబ్బందితో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసి అదనంగా నీరు తెచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి కారణం గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం సేవించి ఆర్పకుండా పారవేసిన ముక్కలతో జరిగినట్లు తెలిపారు. మంటలను అదుపుచేయడంలో ఫైర్ సిబ్బంది సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, మోహన్ బాబు, ఇమ్మాన్యుయల్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 52 of 2022
Arb. No. 448 of 2020
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakash ......Decree Holder
And:
1. T. Rajesh
2. V. SathyaPrakash . . . Judgment Debtors
NOTICE TO J.Dr No.2
To
V. SathyaPrakash,
S/o. Vijay Kumar, Hindu, aged about 36 years, D. No.2-8, Singarapeta H/W, Ramapuram Post, GudipalaMandal, Chittoor District– 517403
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **28-06-2023 .at 10.30 a.m.** either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: **28-06-2023**
Time: 10:30AM.
(By Order of the Court)
K.C.KishoreKumar, B.Com., LL.B.,
Advocate for Petitioner/DHR Advocate

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 100 of 2022
Arb. No. 125 of 2021
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash . . . Decree Holder
And:
1. P. Meghanadham
2. P. Sendhil Kumar . . .Judgment Debtors
NOTICE TO J.Dr No.2
To
1. P. Sendhil Kumar,
S/o. PasupathiNarayanaswamy, Hindu, aged about 42 years, D. No.4-66, Murakambattu, Chittoor - 517127.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **11-07-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.
Hearing Date: **11-07-2023**
Time: 10:30AM.
(By Order of the Court)
K.C.Kishore Kumar, B.Com., LL.B.,
Advocate for Petitioner/DHR Advocate

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.32of 2022
Arb. No.279of 2016
Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Palamanerrep., by its S.P.A. Holder cum Authorised Signatory KhajaMasthanShaik . . . Decree Holder
And:
1. S.A. Zakeer
2. S. Naseer ....Judgment Debtors
NOTICE TO J.Dr No.1
To
1. S.A. Zakeer, S/o.AhmedJhan, Muslim, aged about 34 years, residing at D. No.1-27A, Nernipalle Village and Post, V. Kota Mandal, Chittoor District - 517424.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 14-07-2023 .at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: **14-07-2023**
Time: 10:30AM.
(By Order of the Court)
K.C. Kishore Kumar, B.Com., LL.B.,
Advocate for Petitioner/DHR Advocate

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 46 of 2022
Arb. No. 522 of 2015
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakash . . . Decree Holder
And:
1. S. Ramesh
2.D. Sreedhar . . .Judgment Debtors
NOTICE TO J.Dr No.2
To
D. Sreedhar, S/o. Muragaiah, Hindu, aged about 36 years, resident of Uddandamakarajapuram Village H/W Village, Srirangarajapuram Mandal, Chittoor District - 517167.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 14-07-2023 .at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: **14-07-2023**
Time: 10:30AM.
(By Order of the Court)
K.C.Kishore Kumar, B.Com., LL.B.,
Advocate for Petitioner/DHR Advocate

IN THE COURT OF THE IX ADDITIONL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.84 of 2022
Arb. No.128 of 2021
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakas . . . Decree Holder
And:
1. K. Manikantan
2. V.V. Elumalai . . . Judgment Debtors
NOTICE TO J.Dr No.1
To
1. K. Manikantan, S/o. Kaliean, Hindu, aged about 30 years, resident of Kandriga Village, Avulakonda Village, G.D. Nellore Mandal, Chittoor District – 517421.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 14-07-2023 .at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: **14-07-2023**
Time: 10:30AM.
(By Order of the Court)
K.C. Kishore Kumar, B.Com., LL.B.
Advocate for Petitioner/DHR Advocate

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.45 of 2022
Arb. No.218 of 2015
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash . . . Decree Holder
And:
1. S. Gouseya
2. S. AlthafHussain . . . Judgment Debtors
NOTICE TO J.Dr No.2
To
S. AlthafHussain,
S/o. Abdul Khadar,
Muslim, aged about 39 years, D. No.15-1517, Lalu Garden, Chittoor – 517001.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 14-07-2023 .at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: **14-07-2023**
Time: 10:30AM.
(By Order of the Court)
K.C. Kishore Kumar, B.Com., LL.B.,
Advocate for Petitioner / DHR Advocate

IN THE COURT OF THE HON' BLE SENIOR CIVIL JUDGE :: PUTTUR
I.P. No. 24 OF 2022
BETWEEN:-
N. Krishna Mandadi @ Krishnaiah .... Petitioner
And:-
K. Selvaraju and others .....Respondents
To
1. K. Selvaraju, (Respondent No.1)
S/o K. Kanneppa. D.No. 14/10-3/10, M.D.O. Office Street. Nagari, Chittoor Dist.
2. A. David, (Respondent No.4)
S/o Arul Nandan, Nagari Dalithwada, Nagari.
3. Kuppaiah, (Respondent No.9)
S/o Govindaswamy,
Nindra Village and Post, Nindra, Chittoor Dist.
4. D. Saravanan (Respondent No.11)
S/o Kundaswamy, Aarooru Village, Nindra Mandal.
NOTICE TO THE RESPONDENTS No. 1,4,9,11
Please take Notice that the above petition filed by the petitioner against you No. 1,4,9 and 11 on the file of the Hon'ble Senior Civil Judge, Puttur. The said case is posted for your notice on 30.06.2023. If you failed to appear in person or through an Advocate on 30-06-2023 at 10.30 A.M before the said Court, thus the matter will be decided as ex-parte.
This is the order of this Hon'ble Court.
SRI. D. VARADARAJULU,
ADVOCATE - PUTTUR.

IN THE COURT OF THE PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
HMOP. NO. 259 OF 2022
V. HIMABINDU,
W/O. MACHARIA GUNASEKAR,
D/O K.VEERABHADRAM (PUROTHITHULU)
NO. 191/233, BAZAAR STREET,
BALAJI NAGAR, ARANI VILLAGE,
PONNERI TALUK, THIRUVALLUR
DISTRICT - 601101
.......Petitioner / Wife
Vs
Sri. Macharia Gunasekhar S/o. Ravi,
B.S.Peta Village, Karipakkam Post,
Varadaiahpalem Mandel, Chittoor District,
Andhra Pradesh ......Respondent / Husband.
Please take notice that the above Petition filed by the petitioner/wife for dissolution of Marriage solemnized on 17.10.2021at Sullurpeta in Sri Sathya Sai Kalyana Mandapam , between you and the petitioner, is stands posted for your appearance on 25.7.2023 before Hon' ble principal SUBORDINATE JUDGE AT Ponneri. You are therefore required to be present before the above court on 25.7.2023 either by yourself or through an advocate at about 10.30 A.M failing which the above matter will be decided ex - parte.
T. Kumar, MA. ML.,
B. Senthil Kumar, B.A B.L.,
Advocates for Petitioner / Wife